క్లుప్తంగా

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాళహస్తి: పట్టణంలోని మహిళా డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ బి.రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.కామ్‌లో 55 శాతం ఉత్తీర్ణత నెట్ లేదా సెట్, పీహెచ్‌డి చేసే అభ్యర్థులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈ నెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు కళాశాలలో జరిగే డెమోకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు వివరాలకు 9441964145 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న పార్టీ నాయకులు

శ్రీకాళహస్తి: తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం వైఎస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించాలని నాయకులు కోరారు. పట్టణంలోని 14, 26, 27, 29వ వార్డులలో కరపత్ర ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులను కలిసి అభ్యర్థించారు. కార్యక్రమంలో జలదంకి మదన్‌మోహన్‌రెడ్డి, పగడాల రాజు, దామోదరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం తనిఖీ



ప్రత్యేక ప్రతిభావంతులతో మాట్లాడుతున్న ఎంఈఓ రవీంద్రనాథ్

బుచ్చినాయుడుకండ్రిగ: స్థానిక భవిత కేంద్రాన్ని బుధవారం ఎంఈఓ రవీంద్రనాథ్ తనిఖీ చేశారు. ప్రత్యేక ప్రతిభావంతులకు వివిధ ప్రశ్నలను వేసి జవాబులు రాబట్టారు. ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రంలో 16 మంది ప్రత్యేక ప్రతిభావంతులున్నారని చెప్పారు. ఇక్కడికి వచ్చే పిల్లలకు ప్రతి నెలా రవాణా ఖర్చులు ఇస్తామన్నారు. గ్రహణమొర్రి ఉన్న పిల్లలకు శస్త్ర చికిత్స సర్వశిక్షా అభియాన్ పథకంలో చేయిస్తారన్నారు. ఐఈఆర్‌టీఎస్‌లు ఆయప్ప, జయప్రకాష్ పాల్గొన్నారు.

చేపల చెరువులు వేలం



వేలం నిర్వహిస్తున్న అధికారులు

నారాయణవనం: మండలంలోని రెండు చెరువులను చేపల పెంపకానికి నిర్వహించిన వేలంలో పంచాయతీలకు రూ 5,16,600 ఆదాయం లభించిందని ఈఓపీఆర్‌డీ డాక్టర్ వేణయ్య తెలిపారు. బుధవారం కల్యాణపురం, తిరువట్యం చెరువులను వేలం చేశారు. కల్యాణపురం చెరువు వేలంలో రూ.20,600, తిరువట్యం చెరువు వేలంలో రూ 4,96,000 ఆదాయం లభించిందని ఆయన చెప్పారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ సారకాయలు, సర్పంచ్‌లు నాగూరు, మునెమ్మ, పంచాయతీ కార్యదర్శులు, స్థానికులు పాల్గొన్నారు.

జాబ్ కార్డుదారులకు వంద రోజుల పని



ఉపాధి పనులను పరిశీలిస్తున్న డ్వామా పీడీ

రేణిగుంట: ప్రతి జాబ్‌కార్డుదారునికీ వంద రోజుల పని కల్పనే లక్ష్యంగా పని చేయాలని జిల్లా డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ ఆదేశించారు. మండలంలోని కృష్ణాపురంలో బుధవారం ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. సప్లయ్ ఛానల్‌లో చేస్తున్న పనులపై కూలీలకు రోజువారీ కూలి గిట్టుబాటు ధరపై ఆరా తీశారు. ఒక్కొక్కరికి రోజుకు రూ.265 పడుతోందని వారంతా తెలిపారు. ఉపాధి పనుల్లో ఇటీవల కాలంలో కూలీల సంఖ్య తగ్గిందని, వారి సంఖ్యను పెంచాలని ఆయన మండల ఏపీఓ జ్యోతిశ్రీకి సూచించారు.

అంజిమేడులో..

ఏర్పేడు: ఉపాధి హామీ పథకంలో గ్రామాల అభివృద్ధికి తోడ్పడే పనులను చేయాలని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని అంజిమేడులో ఉపాధి పనులు, కూలీల హాజరును ఆయన పరిశీలించారు. రోజుకు ఎంత వేతనం పొందుతున్నారో కూలీలను అడిగి తెలుసుకున్నారు. రోజూ రెండు పూటలా ఎన్‌ఎంఎంఎస్ యాప్ ద్వారా కూలీల హాజరును పంపాలన్నారు. కూలీలు రోజుకు 4 గంటలు పనులు చేసేలా సిబ్బంది బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో సీడీసీఎల్ చంద్రశేఖర్ రాజు, ఏపీఓ దేవరి, ఈసీ బాలాజీరావు, సాంకేతిక సహాయకులు పట్టాభిరెడ్డి, క్షేత్ర సహాయకురాలు గీతాంజలి, కూలీలు పాల్గొన్నారు.

ప్రజల్లోకి ‘సంక్షేమం’

- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పిలుపు
- సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, వాటి వల్ల ప్రజానీకం పొందుతున్న మేలును ప్రజలకు మరింతగా చాటిచెప్పాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని సింగమాలలో ఒక కల్యాణమండపంలో నూతన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులకు అవగాహన సదస్సు పార్టీ మండల ఇన్‌చార్జి బియ్యపు పవిత్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఫిబ్రవరి 20 నుంచి నిర్వహించ తలపెట్టిన ‘మా నమ్మకం నువ్వే జగన్’ కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల స్టిక్కర్లను వారి గృహాల తలుపులకు అతికించి, అభిప్రాయాలను సేకరించాలన్నారు. అలాగే గత ప్రభుత్వ పాలనలో పథకాలతో జన్మభూమి కమిటీలు, టీడీపీ నాయకులు ఎలా జేబులు నింపుకున్నారో..ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఇంటి ముంగిటకే పథకాల ఫలాలను వలంటీర్లు చేరవేస్తున్న తీరును చాటిచెప్పాలన్నారు. తద్వారా గత ప్రభుత్వానికి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి నడుమ ఉన్న తేడాను ప్రజలు గ్రహించేలా చేయాలన్నారు.

ఇప్పుడు తొట్టంబేడు ఎమ్మెల్యే గడ్డ

పవిత్రారెడ్డి మాట్లాడుతూ, గతంలో తొట్టంబేడు మండలం అంటే.. టీడీపీకి కంచుకోట అంటూ ఉండేవారని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పథకాలతో మండలంలోని అర్హులందరూ లబ్ధి పొందేలా ప్రస్తుత ఎమ్మెల్యే చూపిన చొరవతో ఇప్పుడు తొట్టంబేడు మధన్న గడ్డగా మారిందని ధైర్యంగా చెబుతున్నానన్నారు. మండలంలో రింగ్ రోడ్లు, లిఫ్ట్ ఇరిగేషన్.. ఇలా ప్రతి ఒక్కటీ 30 ఏళ్లలో టీడీపీ ప్రభుత్వం చేయలేదని, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేసి చూపించారన్నారు. ఈ అభివృద్ధి, సంక్షేమాన్ని చాటిచెప్పి వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజారిటీ తొట్టంబేడు మండలం నుంచి వచ్చేలా చేస్తామని ప్రకటించారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సహాయం కావాలన్నా అన్నివేళలా పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటామన్నారు. జగనన్న సచివాలయాల కన్వీనర్ల మండల ఇన్‌చార్జి భక్తవత్సలం, చంద్రయ్య నాయుడు, శ్రీరాములురెడ్డి, చంద్రయ్య యాదవ్, కొన్నలి రమేష్, గురవారెడ్డి, చింత రాజేంద్ర, జీవీ నాయుడు, సుబ్రమణ్యం యాదవ్, ప్రేమ్, నరసింహనాయుడు, కో-ఆప్షన్ మెంబర్ ప్రేమ్‌కుమార్, భాస్కర్ రెడ్డి, సుబ్బయ్య, గంగాధరం తదితరులు పాల్గొన్నారు.



హాజరైన సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు

శివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13 నుంచి 26వ తేదీ వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను సమష్టి కృషితో విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎమ్మెల్యేను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ముక్కంటి శాలువతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, అధికారులు, పాలకమండలి సభ్యులు సమన్వయంతో పనిచేసి సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు సతీష్‌మాలిక్, రాజశేఖర్, వెంకటస్వామి, పాలకమండలి సభ్యులు సాధన మున్నా, రమాప్రభ, కొండూరు సునీత, లక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులు చింతామణి పాండు, పాలమంగళం నీల, శ్రీదేవి, పార్టీ నాయకులు కొండూరు నంద, పీఎం చంద్ర, భాస్కర్ ముదిరాజ్, బాలాగౌడ్, సునీల్, తేజ తదితరులు పాల్గొన్నారు.

అన్నింటా అభివృద్ధే ధ్యేయం



నవరత్నాల ముగ్గు చిత్రంతో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న కాసారం గ్రామస్తులు

- ‘గడప గడప మన ప్రభుత్వం’లో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అన్నింటా అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని శ్రీకాళహస్తి బియ్యపు మధుసూదన్‌రెడ్డి పునరుద్ఘాటించారు. బుధవారం సాయంత్రం మండలంలోని కాసారం, కొత్త దళితవాడ, పాత దళితవాడలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఆయా కుటుంబాల వారు పొందిన పథకాల లబ్ధిని బుక్‌లెట్‌తో వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, మండలంలో తన సొంత నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీటిని రైతాంగానికి ఇచ్చామన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరవేస్తున్నామన్నారు. ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఉన్నవాసుదేవ నాయుడు, కాపిరెడ్డి ఢిల్లీబాబు రెడ్డి, రాఘవులు, సర్పంచ్ మునెమ్మ, వెంకటేష్, శంకరయ్య, ప్రభాకర్, సురేష్‌రెడ్డి, మహదేవరెడ్డి, రఘునాథరెడ్డి, మహేష్, చంద్రయ్య, మోహన్ కిషోర్ నాయుడు, తహసీల్దార్ సుధీర్‌రెడ్డి, ఎంపీడీఓ తరుణాక్షిరెడ్డి, సీఐ విక్రం, పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

విద్య, సంక్షేమానికి పట్టం కట్టాం

- టీడీపీ పాలనలో శూన్యం
- స్పష్టం చేసిన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నాడు-నేడు పథకం ఫేజ్-1 కింద 154 పాఠశాలలను రూ.18.21కోట్లతో అభివృద్ధి చేశామని, అలాగే ఫేజ్-2లో మరో 191 స్కూళ్ల రూ.11.68 కోట్లతో అభివృద్ధి చేస్తున్నట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు వరకు అమ్మ ఒడి, ఆసరా, రైతు భరోసా, వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ, జగనన్న ఇళ్ల పట్టాలు ఇత్యాది.. 23 సంక్షేమ పథకాల కింద రూ.1,362 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేశామన్నారు. చంద్రబాబునాయుడు హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఆడపిల్లలకు టాయ్‌లెట్లు కట్టడానికి రూ.లక్ష కూడా ఇవ్వలేదని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు ఒక్కోదానికి రూ.కోటి మంజూరు చేసి పేద విద్యార్థుల చదువుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చారని తెలిపారు.

మృతురాలి కుటుంబానికి సాయం

రేణిగుంట: స్థానిక పాత చెక్‌పోస్ట్ సమీపంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన బుజ్జమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి స్పందించారు. బుధవారం పార్టీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ నగేషం చేతుల మీదుగా రూ.10వేలను అందజేశారు. ఎంపీటీసీ సుందర మూర్తి, వార్డు సభ్యుడు ఇన్బనాధన్, అరుణ్, నవీన్, దేవా, జేమ్స్, మురుగ పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల హర్షం

గంగాధరనెల్లూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయీ బ్రాహ్మణులకు దేవదాయ శాఖలో స్థానం కల్పించడంపై బుధవారం నాయీ బ్రాహ్మణుల జిల్లా ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, స్థానిక నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమైన ఆలయాల్లో బోర్డు సభ్యుల్ని నియమిస్తామని సీఎం ప్రకటించడం ఆయన ఉదారతకు నిదర్శనమని, జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటామని వారు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

ఏర్పేడు: మండలంలోని చిందేపల్లెలో బుధవారం విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. చిందేపల్లె, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో 24 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. వీటిమూలాన ప్రమాదాలకు సంభవించే అవకాశం ఉండడంతో పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాలతో ట్రాన్స్‌కో అధికారులు కొత్త సంభాలను ఏర్పాటు చేశారు. సర్పంచ్ పెంచలయ్య పర్యవేక్షించారు.

నీలకంఠేశ్వరాలయంలో మహా కుంభాభిషేక పూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ అనుబంధ నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో బుధవారం మహా కుంభాభిషేక పూజలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం వరకు పూజలు చేయనున్నారు. తొలిరోజున కలశ స్థాపన, వినాయక పూజ,మంత్ర పుష్పం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, పాలకమండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీపల్లికొండేశ్వరాలయ ప్రత్యేక ఆహ్వానితునిగా రాధాక్రిష్ణారెడ్డి

పిచ్చాటూరు: నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీపల్లికొండేశ్వరాలయ ప్రత్యేక ఆహ్వానితులుగా బాలిరెడ్డి రాధాక్రిష్ణా రెడ్డికి ప్రభుత్వం మళ్లీ అవకాశం కల్పించింది. దీనికి సంబంధించి బుధవారం ఉత్తర్వులను జారీ చేసింది. అందరికీ కలుపుకొని ఆలయాభివృద్ధికి కృషి చేస్తానని రాధాక్రిష్ణారెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

బాల్య వివాహాలు నేరం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఉష

ఏర్పేడు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఏఎస్‌ఐ ఉష అన్నారు. బుధవారం ఏర్పేడు ఎస్టీ కాలనీలో బాల్య వివాహాల నిర్మూలనపై వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా బాల్యవివాహాలు చేయకుండా చూడాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తున్న పక్షంలో తమకు సమాచారమివ్వాలని కోరారు. బాల్యవివాహాలు చేస్తే రూ.లక్ష జరిమానా విధిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రగతి సంస్థ మండల కన్వీనర్ శిరీష, ప్రజాప్రగతి ట్రస్ట్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, మహిళలు పాల్గొన్నారు.



బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగలో..

బుచ్చినాయుడుకండ్రిగ: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎస్‌ఐ మంజునాథరెడ్డి హెచ్చరించారు. బుధవారం మండలంలోని కాంపాళెంలో బాల్య వివాహాలు, సైబర్‌క్రైమ్, ట్రాఫిక్ నిబంధనలపై గ్రామస్తులకు ఎస్‌ఐ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ, బాల్య వివాహాలను నిరోధించాలని విజ్ఞప్తి చేశారు. అమ్మాయిలకు 18 ఏళ్లు, అబ్బాయిలకు 21 ఏళ్లు నిండిన తర్వాతే వివాహం చేయాలన్నారు. బాల్యవివాహాలను ప్రోత్సహించినా, చేసినా జైలుశిక్ష తప్పదన్నారు.కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆధార్ సమస్యల పరిష్కారానికే ప్రత్యేక శిబిరాలు

బుచ్చినాయుడుకండ్రిగ: ఆధార్ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ త్రివిక్రమ్‌రావు తెలిపారు. బుధవారం బుచ్చినాయుడుకండ్రిగ, గాజులపెళ్లూరు గ్రామ సచివాలయాల్లో ప్రత్యేక ఆధార్ శిబిరాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. అర్హత ఉండి ఆధార్ సమస్యలతో పలువురు ప్రభుత్వ పథకాల ఫలాలు పొందలేక పోతున్నారని, దీనిని గుర్తించిన ప్రభుత్వం ప్రత్యేకంగా సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తోందన్నారు. 41 మంది వివరాలను అప్‌డేట్ చేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, వీఆర్‌ఓ తదితరులు పాల్గొన్నారు.



ఆధార్‌ను అప్‌డేట్ చేసుకుంటున్న కార్డుదారుడు

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

వరదయ్యపాళెం: మండలంలో సంతవేలూరులోని శ్రీకామాక్షిదేవి సమేత వాలీశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త మాయాని శేఖర్‌రెడ్డి, చెంచులక్ష్మి తెలిపారు. బుధవారం ఉత్సవాల వాల్‌పోస్టర్లను ఆలయ ప్రాంగణంలో గ్రామస్తులతో కలసి ఆవిష్కరించారు.



మహాశివరాత్రి వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఆలయ ధర్మకర్త

సంక్షేమాన్ని చాటిచెప్పండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

కేవీబీపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు కలుగుతున్న మేలును ప్రతి కుటుంబానికీ చాటిచెప్పాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లకు నిర్వహించిన రెండో రోజు శిక్షణలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ పాలనలో పథకాలను పంచుకుని దోచుకున్న జన్మభూమి కమిటీలకు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇంటింటికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్న వలంటీర్లకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటి తలుపుకు సంక్షేమ స్టిక్కర్లను అతికించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ గవర్లకృష్ణయ్య, జెడ్పీటీసీ ము నెమ్మ, పార్టీ ముఖ్యనేతలు నందకుమార్, లాల్‌బాబు యాదవ్, వైస్ ఎంపీపీ డేరాల శ్రీనివాసులు, మండల సచివాలయాల కన్వీనర్ల అధ్యక్షుడు శాస్త్రిరాజు, ఎంపీటీసీ లు సుబ్బన్న, మాధవయ్య, ప్రసాద్‌రెడ్డి, వెంకటరత్నం, మాన్యం వెంకటేశులు, సుబ్బరామనాయుడు, సర్పంచులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్చండి



మాట్లాడుతున్న ప్రగతి సంస్థ ప్రతినిధులు

రేణిగుంట: బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్చి నాణ్యమైన ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని ప్రగతి సంస్థ కో-ఆర్డినేటర్ తులసీరాంరెడ్డి అన్నారు. ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కృష్ణాపురం, గుత్తివారిపల్లె, వెదుళ్లచెరువు గ్రామాల్లో బుధవారం ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లల నమోదు-డిజిటల్ విద్య ప్రాముఖ్యతపై కళాజాత నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నాడు-నేడుతో ప్రభుత్వ స్కూళ్ల రూపురేఖలను కార్పొరేట్ స్కూళ్ల కంటే మిన్నగా తీర్చిదిద్దిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం కోసం అమ్మ ఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న విద్యాదీవెన పథకాలను అమలు చేయడంతోపాటు జగనన్న గోరుముద్ద పథకం కింద పోషకాహారాన్ని విద్యార్థులకు పెడుతోందన్నారు. పిల్లలు వీటిని సద్వినియోగం చేసుకుని ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నని ప్రభుత్వ వాంఛిస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రగతి సంస్థ మండల కో-ఆర్డినేటర్ జయలక్ష్మి, కమ్యూనిటీ కార్యకర్త రెడ్డిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మామిడి సాగులో సేంద్రియ విధానం మేలు



మామిడి సాగు విధానాన్ని వివరిస్తున్న సుధాకర్

సత్యవేడు: మామిడి సాగులో సేంద్రియ విధానాన్ని రైతులు పాటించాలని తిరుపతి కృషి విజ్ఞాన ఉద్యానవన శాస్త్రవేత్త సుధాకర్ అన్నారు. మామిడి సాగుపై బుధవారం మదనంబేడు రైతు భరోసా కేంద్రంలో రైతులకు ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో అవగాహన, శిక్షణ కార్యక్రమం మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఉద్యానవన శాస్త్రవేత్త మాట్లాడుతూ, వర్షాలు అధికమైన మామిడిలో పూత రావడం ఆలస్యం అవుతుందన్నారు. పూత దశకు ముందే దుక్కిలు దున్నాలన్నారు. మామిడి తోటల్లో సూర్యరశ్మి పడేలా ప్రతి ఏటా కొమ్మలు కత్తిరించాలన్నారు. పూత దశలో నీటి తడులు పెట్టరాదని, సాగు పరంగా సేంద్రియ విధానాన్ని మూడేళ్ల పాటు కొనసాగిస్తే రైతులకు ఆర్గానిక్ సర్టిఫికెట్ ఇస్తామన్నారు. మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ, మామిడి రైతులకు అవసరమైన పనిముట్లు, యంత్రాలు, పరికరాలు ప్రభుత్వం సబ్సిడీపై ఇవ్వాలని కోరారు. హార్టికల్చర్ అధికారిణి రాధారాణి, వైస్ ఎంపీపీ సరోజినీ, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశులు, ఏపీఐఐఏటీసీ అధికారి దేవకుమార్, వ్యవసాయ అసిస్టెంట్లు మదన్ మోహన్, రుద్రయ్య , రైతులు పాల్గొన్నారు.

గదుల ఆక్రమణలు తొలగించండి



గదులను పరిశీలిస్తున్న పాలకమండలి చైర్మన్ అంజూరు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన గదులను ఆక్రమించుకున్న వారు వెంటనే తమ సామగ్రిని తొలగించాలని పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆదేశించారు. బుధవారం ఆయన ఆలయ దుకాణ సముదాయాలను పరిశీలించారు. 64 గదులకు గాను 18 గదులు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. ఆక్రమించిన గదుల్లో ఉన్న సామగ్రిని ఆలయ సిబ్బంది తొలగించారు. అంజూరు మాట్లాడుతూ, ఆలయానికి సంబంధించిన 18 గదులకు రెండేళ్లుగా అద్దె చెల్లించలేదని మండిపడ్డారు. ఎవరైనా ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు ప్రతాప్, ప్రత్యేక ఆహ్వానితులు జూలగంటి సుబ్బారావు, స్థానిక ప్రముఖులు భాస్కర్ ముదిరాజ్, అరవింద్‌రెడ్డి, నరసింహులు, బాలగడ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సంచార పశు వైద్య అంబులెన్సు ప్రారంభం



అంబులెన్సు ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారులు

తొట్టంబేడు (శ్రీకాళహస్తి రూరల్): శ్రీకాళహస్తి నియోజకవర్గానికి సంబంధించి అత్యాధునిక సౌకర్యాలతో రెండవ సంచార పశు వైద్య అంబులెన్సును బుధవారం ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చిన్న సింగమాలలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలో రెండేసి చొప్పున అంబులెన్సు ఏర్పాటు చేసి మూగజీవాల వైద్యానికీ, పాడి రైతుల శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితిలో పశువైద్యం కోసం 1962 నంబర్‌కు ఫోన్ చేసి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటివరకు శ్రీకాళహస్తి నియోజకవర్గం లో మొదటి వాహనం ప్రారంభించిన ఎనిమిది నెలల్లో 1,685 పశువులకు చికిత్స చేయించుకుని 896 మంది రైతులు లబ్ధిపొందారని తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ శ్రీకాళహస్తి సహాయ సంచాలకులు డాక్టర్ శ్రీకాంత్ బాబు, రేణిగుంట ఏడీ డాక్టర్ సునీత, పశు వైద్యులు శరత్ చంద్రారెడ్డి, ఉష, శిల్పారెడ్డి, మురళి, గోపీనాథ్, అరుణ్, స్రవంతి, ఊహ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ వ్యాఖ్యలు హేయం



నిరసన వ్యక్తం చేస్తున్న ఐద్వా సభ్యులు

రేణిగుంట: బీజేపీ ఎంపీ చంద్రప్రకాష్ జోషి ‘సతీ సహగమనం గొప్ప ఆచారమని’ పార్లమెంటులోనే వ్యాఖ్యానించడం హేయమని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని తారక రామానగర్‌లో బుధవారం సావిత్రీబాయి పూలే ప్రాంగణంలో ఐద్వా ఆధ్వర్యంలో మహిళలు ఎంపీ వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన చేశారు. బీజేపీ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని భావిస్తూ వికృత చర్యలకు పాల్పడుతోందని, పార్లమెంటు సాక్షిగా ఎంపీ చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, భారతావనికి క్షమాపణలు చెప్పి ఎంపీ పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా మహిళలు కస్తూరి, మమత, సత్యశ్రీ, వనిత, షాహిదా, ఫాతిమా, జరీనా, నాగలక్ష్మి, భార్గవి, రాధిక, చందన, విద్యా వికాస వేదిక జిల్లా కన్వీనర్ వెంకటరమణ పాల్గొన్నారు.

కరెంట్ స్తంభానికి మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..

కేవీబీపురం: మండలంలోని పెరిందేశం దళితవాడలో కరెంటు స్తంభం వద్ద ప్రమాదకరంగా నిప్పురవ్వలు పడుతున్న వైర్లను బుధవారం తొలగించి వాటి స్థానంలో కొత్త వైర్లను అమర్చారు. కొన్ని నెలలుగా స్థానికులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలపై మంగళవారం సాక్షి దినపత్రికలో ×పొంచి ఉన్న ప్రమాదం× శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు.



మరమ్మతులు చేస్తున్న ట్రాన్స్‌కో సిబ్బంది